ప్రజాశక్తి

గురువారం 25 ఏప్రిల్ 2024 1

అనంతపురం శ్రీ సత్యసాయి

ఎన్డీఏ కూటమిలో ఎన్నికలకు ముందే కలహాలు మొదలయ్యాయి. బిజెపి, టిడిపి, జనసేన మూడు పార్టీలు కలసి ఎన్నికలకు ఒక కూటమిగా వెళు తున్నాయి. ఈ కూటమి ఆదిలోనే కలహాల కుంపటిని రాజేస్తోంది. నామినేషన్ల ప్రక్రియ జరుగుతున్న సమయంలోనే ఇవి ప్రారంభమయ్యాయి. ముఖ్యంగా పరిపూర్ణానంద స్వామి వ్యవహారం కూటమి మైత్రి కలహాల కుంపటిలాగ ఉందనే విషయాన్ని స్పష్టం చేస్తోంది. ప్రస్తుతం ఆయన హిందూపురం అసెంబ్లీ, పార్లమెంట్ రెండు స్థానాలకు నామినేషన్లు వేశారు. ప్రచారం కూడా చేస్తానంటూ ప్రకటించారు. కూటమిలో సర్దుపోట్లు ఎన్నికల సమయానికి మరింత ఎక్కువ అయ్యే అకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

కలహాల కూటమి..!

- స్వతంత్ర అభ్యర్థిగా పరిపూర్ణానంద నామినేషన్
- కావాలనే అడ్డుపడ్డారంటూ టిడిపిపై విమర్శలు
- పార్లమెంట్‌లోని అన్ని స్థానాల్లో ప్రచారం చేస్తానంటూ ప్రకటన

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పార్లమెంటు సీటు వ్యవహారం కూటమిలో చిచ్చును రాజేసింది. పొత్తులు కుదురుతున్న సమయంలోనే హిందూపురం పార్లమెంట్ స్థానం బిజెపి అడుగుతోందని ప్రచారం జరిగింది. అది ఖరారవుతున్నట్టు ఒక దశలో ప్రచారం నడిచింది. ఆ సీటు కోసం బిజెపి నాయకులు సత్యకుమార్, బిజెపి రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, స్వామి పరిపూర్ణానంద ఇలా అందరూ పోటీ పడ్డారు. ఈ విషయంలో హిందూపురంలో ఒకరినొకరు పరస్పరం బాహాటంగానే విమర్శించుకున్నారు. ఈ నేపథ్యంలో బిజెపి హిందూపురం పార్లమెంట్ కాకుండా ధర్మవరం అసెంబ్లీ సీటు ఒక్క దానితోనే బిజెపి సరిపెట్టుకుంది. ధర్మవరం నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థిగా జి.సూర్యనారాయణ ఉంటారని ముందు నుంచి ప్రచారం జరిగింది. ఆయన కాకుండా హిందూపురం పార్లమెంటు సీటు ఆశించిన సత్యకుమార్‌ను ధర్మవరం అసెంబ్లీ అభ్యర్థిగా బిజెపి ప్రకటించింది. అప్పటి నుంచి బిజెపి నాయకులుగా ఉన్న జి.సూర్యనారాయణ ఆ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. కొత్త వ్యక్తి స్థానికేతరుడైన సత్యకుమార్ పూర్తిగా టిడిపిపై ఆధారపడి ముందుకుపోయే పరిస్థితి నెలకొంది. ఈయనకు టిడిపి నుంచి ఏ మేరకు సహకారం

మిగతా 3లో

అట్టహాసంగా నామినేషన్లు

ప్రజాశక్తి-అనంతపురం

ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా 6వ రోజు బుధవారం నాడు అట్టహాసంగా నామినేషన్లు నమోదయ్యాయి. అనేక నియోజకవర్గాల్లో వైసిపి, టిడిపి నాయకులు పెద్దఎత్తున నామినేషన్లు దాఖలు చేశారు. రాప్తాడు, అనంతపురం, పెనుకొండ, తాడిపత్రి, శింగనమల ఇలా అనేక నియోజకవర్గాల్లో భారీగా జన సమీకరణతో నామినేషన్లు దాఖలయ్యాయి. గురువారంతో నామినేషన్ల గడువు కూడా ముగియనుంది. ఒక్క రోజు మాత్రమే ఉండటంతో నామినేషన్లు జోరుగా పడ్డాయి. అనంతపురం జిల్లా పరిధిలో 63 నామినేషన్లు బుధవారం ఒక్క రోజే దాఖలయ్యాయి. అనంతపురం పార్లమెంటుకు ఆరు నామినేషన్లు పడ్డాయి. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా చూస్తే అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయి. రాప్తాడు నియోజకవర్గానికి ఆరు,

మిగతా 3లో

ఉపాధి, తాగునీటిపై ప్రత్యేక దృష్టి

కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

కలెక్టర్ వి.వినోద్‌కుమార్

ఉపాధి హామీ పథకం కింద ఫారంఫండ్, అమత్ సరోవర్ పనులను చేపట్టడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అనంతపురం కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్ ఆదేశించారు. బుధవారం నాడు అనంతపురం కలెక్టరేట్ నుంచి ఉపాధి హామీ పనులు, తాగునీటి సరఫరాపై ఉపాధి హామీ ఏపీవోలు, ఏపీడీలు, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ, డిఈలు, ఏఈలతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద ప్రతివారం ప్రతి మండలంలో 5 ఫారంఫండ్లు, 5 అమత్ సరోవర్ పనులను మొదలు పెట్టాలన్నారు. వేసవి నేపథ్యంలో కూలీల సంఖ్య మరింత పెరగాలన్నారు. ప్రతి

మిగతా 3లో

లోపలి పేజీలో

అధైర్య పడొద్దు..
- అండగా ఉంటాం..!
- నందమూరి బాలకృష్ణ 3

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ..
- రైతు రుణమాఫీ, ప్రత్యేకహోదా
- ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్ రెడ్డి 7

టిడిపి, వైసిపి బిజెపి తొత్తులు
- ఎన్నికల్లో ఓడించాలి
- ఇండియా వేదిక నాయకులు 4

నేతన్న కేంద్రం...
- ధర్మవరం నియోజకవర్గం..!
- ప్రతి ఎన్నిక అక్కడ ప్రత్యేకం 5

సత్యసాయి సేవలు స్ఫూర్తిదాయకం

కేరళ గవర్నర్ ఆరీఫ్ మహమ్మద్ ఖాన్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్



మాట్లాడుతున్న కేరళ రాష్ట్ర గవర్నర్

సమాజానికి సత్యసాయి అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని కేరళ రాష్ట్ర గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ పేర్కొన్నారు. బుధవారం నాడు పుట్టపర్తిలో జరిగిన సత్యసాయి ఆరాధన మహోత్సవాలకు ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. మంగళవారం రాత్రి ప్రశాంతి నిలయానికి చేరుకున్న గవర్నర్ బుధవారం ఉదయం సాయి కుల్వంత్ సభ మండపంలో సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. అక్కడ జరిగిన సమావేశంలో ట్రస్టు సభ్యుడు నాగానంద ఆరాధన ఉత్సవాల ప్రాముఖ్యతను వివరించారు. సత్యసాయిబాబా అఖిలభారత సేవా సంస్థల అధ్యక్షుడు నిమిష్ పాండే మాట్లాడుతూ సత్యసాయి శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం గవర్నర్ ట్రస్ట్ సభ్యులు సత్య సాయి దివ్యాంగ జన సేవా, సత్యసాయి

మిగతా 3లో

ఈనామ్‌ను రద్దు చేయాలి

ఎపి రైతు సంఘాల వినతి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

అనంతకు వినతిపత్రం అందిస్తున్న రైతుసంఘాల నాయకులు

అనంతపురం చీని మార్కెట్ యార్డులో ఈనామ్ వ్యవస్థను రద్దు చేసి, పులివెందుల మార్కెట్ యార్డు మాదిరిగా వేలం పాట ద్వారా అమ్మకాలు జరపాలని ఆంధ్రప్రదేశ్ రైతు, పండ్ల తోటల రైతు సంఘం నాయకులు ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, వి.శివారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పండ్లతోటల రైతుసంఘం జిల్లా కార్యదర్శి వి.శివారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో సుమారు 42,490 ఎకరాల్లో 10,62,260 టన్నులు చీని పంటను రైతులు పండిస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల, పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలతో ఎరువులు, పురుగు మందులు, చీడపురుగులు ప్రకతి వైపరీత్యాలను తట్టుకుని రైతులు చీనీ పంటను పండిస్తున్నారని తెలిపారు. పంటకు గిట్టుబాటు ధరల

మిగతా 3లో

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి - గాండ్లపెంట

వైసీపీ మాజీ మండల కో ఆప్షన్ సభ్యుడు ఎస్ వి సికిందర్ ఫక్రుద్దీన్ తమ కార్యకర్తలతో కలసి టిడిపిలో చేరారు.కదిరి కూటమి అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ సి కొండయ్య, నాయకులు అప్పిరెడ్డి వెంకటరమణారెడ్డి, ప్రసాద్, పవన్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : తవలంమర్రి వైసిపి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన టి.వెంకటరమణ బుధవారం టిడిపిలో చేరారు. ఆపార్టీ కార్యాలయంలో కదిరి టీడీపీ అభ్యర్థి కంది కుంట సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాజశేఖర్, రాజారెడ్డి, సర్పంచి నాగరాజు,శివయ్య ,నరసింహులు ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

పుట్టపర్తి మున్సిపాలిటీ 2వ వార్డ్‌లో టిడిపి యువ నాయకులు రామ్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ రూపొందించిన సూపర్ సిక్స్ మినీ మేనిఫేస్టో లోని అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంటో టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ పిసీ గంగన్న, నాయకులు జనార్ధన్ చెన్నప్ప, పాపారాయుడు, పోతన్న, చంద్ర స్వామి, గంగరాజు, సత్తి, రమేష్, వెంకటాద్రి, రమణ, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు : టిడిపి సూపర్ సిక్స్ తోనే రాష్ట్రంలో సంక్షేమాన్ని నెలకొల్పే టిడిపిని వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని తెలుగుదేశం నాయకులు గొల్ల నాగరాజు యాదవ్,లక్ష్మి నారాయణ యాదవ్,మండల కన్వీనర్ రంగారెడ్డి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి అశ్వతప్ప ,నందీష్, రామప్ప, బైరవరెడ్డి, తిప్పారెడ్డి, అంజినప్ప, శ్రీనివాస్ రెడ్డి, విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు

జైన్ స్కూల్‌లో సంబరాలు

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరి పట్టణం బేరిపల్లి వద్ద ఉన్న జైన్ స్కూల్ నందు బుధవారం ఘనంగా స్కూల్‌డే వేడుకలు నిర్వహించారు. యుకెజి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం జయ గుప్తా, సిఒఒ సాగర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోండి

కొత్తచెరువు రూరల్ : ఎన్నికల విధులలో పాల్గొనే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటును తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి తెలిపారు ఈ ఎన్నికలలో విధులు నిర్వర్తించడానికి ఉత్తర్వులు పొందిన ఉద్యోగులు ఈనెల 26వ తేదీ లోపల ఫారం 12 ని సంబంధిత రిటర్నింగ్ ఆఫీసర్ కి అందించి పోస్టల్ బ్యాలెట్‌ను పొందాలన్నారు ఈ ఫారం ను రిటర్నింగ్ అధికారికి సమర్పించకపోతే ఆ ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్‌ను కోల్పోతాడని అన్నారు.

టిడిపి రెబల్ అభ్యర్థి నామినేషన్

పుట్టపర్తి రూరల్ : తెలుగుదేశం రెబెల్ అభ్యర్థిగా వడ్డే సిమెంట్ పోలన్న బుధవారం భారీ జన సందోహం మధ్య నామినేషన్ వేశారు. అంతకుమునుపు శిల్పారామం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. నామినేషన్ అనంతరం పోలన్న మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గంలో దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, పల్లె రఘునాథ్ రెడ్డి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే బీసీలను ఆదరించాలని కోరారు. త్వరలోనే ఇంటింటి ప్రచారం నిర్వహిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు జరిపిటి కృష్ణమూర్తి, ఉత్తన్న, గంగరాజు, డాక్టర్ కుల్లాయప్ప, ప్రసాద్, కిష్ట, పెద్దన్నతో పాటు అధికసంఖ్యలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ,బిసి సోదరులు, వడ్డెరులు పాల్గొన్నారు.

స్టాక్ పాయింట్ హమాలీలకు ఉపాధి కల్పించాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.ఎస్. వెంకటేష్

సమావేశంలో మాట్లాడుతున్న ఈఎస్. వెంకటేష్

ప్రజాశక్తి - బుక్కపట్నం

రూట్ మ్యాపింగ్ పేరుతో కొన్ని స్టాక్‌పాయింట్లలో అనేక సంవత్సరాలుగా పని చేస్తున్న హామాలీలకు ఉపాధి లేకుండా చేయడం బాధాకరమని వారిని యధావిధిగా కొనసాగించకపోతే పూర్తిగా అన్ని స్టాక్ పాయింట్లను బంద్ చేస్తామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ ఎస్ వెంకటేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుక్కపట్నం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తక్షణమే జాయింట్ కలెక్టర్ జోక్యం చేసుకొని హమాలీలకు ఉపాధిని కల్పించాలన్నారు. లేనిపక్షంలో కొత్తగా మ్యాపింగ్ చేసిన గ్రామాలకు రేషన్ సరుకుల రవాణా నిలుపుదల చేస్తామన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా 12 స్టాక్ పాయింట్స్ లో పనిచేస్తున్న హమాలీలకు కనీస సమాచారం ఇవ్వకుండా రూట్ మ్యాపింగ్ పేరుతో నిర్ణయం తీసుకోవటం దారుణమన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ వీటిని ఎలా మార్పుల చేపడతారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బ్యాళ్ళ అంజి,సివిల్ సప్లై హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి రాందాస్, మోమిన్, చిన్న సుబ్రహ్మణ్యం, నరసింహులు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా సెమిస్టర్ పరీక్షలు

ఎస్కేయు వీసీ హుస్సేన్‌రెడ్డి

ధర్మవరం టౌన్ : శ్రీకష్ణదేవరాయ విశ్వవిద్యాలయ పరిధిలో డిగ్రీ కళాశాలల విద్యార్థులకు నిర్వహించే సెమిస్టర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు వీసీ హుసేన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం 2,4,6 సెమిస్టర్ పరీక్షలను కెహెచ్ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న పరీక్షలను ప్రొఫెసర్ రాంగోపాల్‌తో కలసి తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలో పరీక్షలు జరుగుతున్న తీరును, మౌళిక వసతుల ఏర్పాటును ఆడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్‌రెడ్డి, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని విధాలా అభివృద్ధి చేస్తా : బికె

ప్రజాశక్తి -పెనుకొండ రూరల్

తనను ఆదరిస్తే హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని టిడిపి ఎంపీ అభ్యర్థి బికె. పార్థసారధి అన్నారు. బుధవారం పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న అయన మీడియాతో మాట్లాడుతూ గతంలో జిల్లా పరిషత్ చైర్మన్ గా, ఎంపీ గా, రెండు సార్లు ఎమ్మెల్యే గా, 16సంవత్సరాలు జిల్లా పార్టీ అధ్యక్షులుగా పని చేశానని తెలిపారు. 20సంవత్సరాలు తరవాత ఎంపీ గా పోటీ చేసేందుకు అవకాశం కల్పించిందని తప్పకుండా ప్రజలు తనను ఆదరిస్తారని తెలిపారు.

టిడిపి పతనం ఖాయం : వైసిపి

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

వచ్చే ఎన్నికల్లో టిడిపి పతనం ఖాయమని పుట్టపర్తి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి శాంతమ్మ విమర్శించారు. ఈ మేరకు వారు బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈసందర్భంగా వైసిపి నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి భాగ్యరేఖకు శ్రీధర్ రెడ్డి తన నామినేషన్ పత్రాలను అందజేశారు. అదేవిధంగా హిందూపురం ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ భారీ వాహనాలలో ర్యాలీ గా వచ్చి కలెక్టరేట్‌లో నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలను జిల్లా రిటర్నింగ్ అధికారి అరుణ్ బాబుకు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమంగా సంపాదించడం అడ్డగోలుగా మాట్లాడడం రఘునాథరెడ్డి నీచ సంస్కృతికి నిదర్శనమని ఆరోపించారు. ఎంపీ అభ్యర్థి శాంత మాట్లాడుతూ తాను లోకల్ అని అన్నారు.తాను ఉమ్మడి అనంతపురం జిల్లా కోడలినే అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపిలో చేరిన బిజెపి మండల అధ్యక్షులు

ప్రజాశక్తి తలుపుల

బిజెపి మండల అధ్యక్షులు ఆదినారాయణ బుధవారం వైసిపిలో చేరారు. పట్టణంలోని వైసిపికార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్, హిందూపురం పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన వైసిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి షాకీర్, ఎంపీపీ రఫీ నాయక్, వైసిపి నాయకులు కుర్లి శివారెడ్డి, అడ్వకేట్ వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన నామినేషన్ల పర్వం

మడకశిరలో ఎంఎస్, రాజు రోడ్‌షో

నామినేషన్ పత్రాన్ని అందజేస్తున్న దీపిక

ప్రజాశక్తి - మడకశిర

తెలుగుదేశం పార్టీ మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెస్ రాజు బుధవారం పట్టణంలో భారీ జన సందోహం మధ్య నామినేషన్ దాఖలు చేశారు. అంతకు మందు నిర్వహించిన భారీ ర్యాలీలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి , ఐదు మండలాల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెస్ రాజు తన నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి గౌరీశంకర్‌కు అందజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి , ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో మడకశిర అభివృద్ధి జరగలేదన్నారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాజును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, కౌన్సిలర్లు,నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి రూరల్ : పుట్టపర్తి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి బుధవారం అట్టహాసంగా నామినేషన్ వేశారు. పుట్టపర్తి లోని సత్యమ్మ గుడి వద్ద నుండి ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ కొనసాగింది, ఆర్డీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి భాగ్యలక్ష్మికి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తన సతీమణి అపర్ణ, కడపల మోహన్ రెడ్డి, ఆధ్వర్యంలో నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తమ కర్తవ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్: ధర్మవరం ఆర్డీవో కార్యాలయంలో బుధవారం తొమ్మిది నామినేషన్లు దాఖలయ్యాయని రిటర్నింగ్ అధికారి వెంకట శివరామిరెడ్డి తెలిపారు. వైసిపి తరపున ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ తరపున రంగన అశ్వర్థనారాయణ, ఆల్ ఇండియా కిసాన్ జనతా పార్టీ తరపున గట్టు చైతన్య, జైభీమ్రావు భారత్ పార్టీ తరపున ధారా శంకర్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బీఎల్ఎసీ పార్టీ తరపున వీరనారాయణస్వామి, స్వతంత్ర అభ్యర్థులుగా బీరే సోమశేఖర్, కవిత రెండుసెట్లు, బీజేపీ తరపున సత్యకుమార్ యాదవ్ నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు.

హిందూపురం : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆరవ రోజు బుధవారం నలుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. వైసిపి తరపున టి ఎన్ దీపిక, సి వేణురెడ్డి, టిడిపి అభ్యర్థి బాలకృష్ణ తరపున జనసేన ఇన్‌చార్జ్ ఆకుల ఉమేష్ రెండు సెట్లు, స్వతంత్ర అభ్యర్థిగా వెంకటేష్ రెడ్డి నామినేషన్ వేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 18 సెట్ల నామినేషన్లు దాఖలు అయినట్లు వేసినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివప్రసాద్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ రెడ్డి శేఖర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

కదిరి టౌన్:కదిరిలో బుధవారం మూడు నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఇండియన్ కాంగ్రెస్ పార్టీ తరపున కొండకమర్ల శాన్వాస్ , ఇండియన్ ప్రజా కాంగ్రెస్ తరపున టి సురేష్, పిరమిడ్ పార్టీ తరఫున ముచ్చుకోట్ల రాజేంద్ర తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి వంశీకృష్ణకు అందజేశారు.

హిందూపురం : హిందూపురం అసెంబ్లి నియోజక వర్గం నుంచి వైసిపి తరపున టిఎన్ దీపిక నామినేషన్ దాఖలు చేశారు. ఈసందర్భంగా పట్టణంలో భారీ రోడ్ షో నిర్వహించారు. అంబేద్కర్ సర్కిల్ లో ఏర్పాటు చేసిన బహినరంగ సభలో దీపిక మాట్లాడారు. అనంతరం రిటర్నింగ్ కార్యాలయం చేరుకున్న దీపిక తన నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి అభిషేక్ కుమార్ కు అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కొండూరు వేణుగోపాల్ రెడ్డి, మధుమతి రెడ్డి, మాజీ ముతవల్లీ కలీం, వేణురెడ్డి, నియోజక వర్గ పరిశీలకులు వలివేటి రాజారెడ్డితో పాటు నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్నా ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మడకశిర : సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల కార్యక్రమంలో భాగంగా 10 నామినేషన్లు దాఖలు అయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఎమ్మెస్ రాజు, బి ఎస్ పి తరఫున ఇండివర్,, సమాజవాది పార్టీ తరపున కృష్ణ, కాంగ్రెస్ పార్టీ తరపున కే సుధాకర్, వైసిపి తరపున ఈరలకప్ప, స్వతంత్ర అభ్యర్థులుగా లక్ష్మీ నరసప్ప, జగన్నాథ ప్రసాద్, ప్రియాంక, రవీంద్ర, నరసింహమూర్తి నామినేషన్ దాఖలు

అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం..!

నందమూరి బాలకృష్ణ

ప్రజాశక్తి-హిందూపురం

మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ నారాయణరెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఆదినారాయణ రెడ్డి కుటుంబ సభ్యులను హిందూపురం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణ బుధవారం నాడు పరామర్శించారు. టిడిపికి ఎన్నో సేవలు అందించి ఇటీవల మృతి చెందిన మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ నారాయణరెడ్డి కుటుంబ సభ్యులను సడ్లపల్లిలో వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు, అనంతరం సడ్లపల్లిలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు. అంతకుముందు లేపాక్షి మండలం నాయనపల్లి గ్రామంలో మాజీ జెడ్పీటీసీ ఆదినారాయణ రెడ్డి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆదినారాయణరెడ్డి సేవలను పార్టీ గుర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజనప్ప, పట్టణాధ్యక్షులు డీఈ రమేష్ కుమార్, లేపాక్షి మండల కన్వీనర్ జయప్ప, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ చంద్రమోహన్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి రామాంజినమ్మ, నాయకులు రాము, మారుతి ప్రసాద్, ఆనంద్ కుమార్, లింగారెడ్డి, వెంకటనారాయణ, రామప్ప తదితరులు పాల్గొన్నారు.

నారాయణరెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న బాలకృష్ణ

యువకుడి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-గుత్తి

మండలంలోని లచ్చానుపల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడు బుధవారం ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. ఆదర్శ్ కొన్ని రోజులుగా కుటుంబ సమస్యలతో బాధపడుతుండేవాడు. ఈ క్రమంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో విష ద్రావకం తాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం అనంతపురం తీసుకెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఆటోనగర్‌లో సెబ్ సోదాలు

కర్నాటక మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని ఆటోనగర్‌లో సెబ్ పోలీసులు బుధవారం నాడు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఒక మహిళను అరెస్టు చేసి అక్రమ మద్యాన్ని సీజ్ చేశారు. సెబ్ సిఐ రాజ శేఖర్ గౌడ్ ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఆటోనగర్‌లో అక్రమ మద్యం వ్యాపారం జరుగుతున్నట్లు పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్ ఎస్ఐతో పాటు ఇంటెలిజెన్స్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో ప్రమీలమ్మ ఇంట్లో ఉన్న 432 కర్నాటక టెట్రా పాకెట్ల మద్యాన్ని సీజ్ చేశామన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐలు రాంప్రసాద్, కమలాకర్, దౌలత్, సిబ్బంది ప్రసాద్, ప్రకాష్, శంకర్ నాయక్, అంజినేయులు, విశాలాక్షి పాల్గొన్నారు.

నామినేషన్ పత్రాలను అందిస్తున్న వజ్జల మల్లికార్జున

సందడిగా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నామినేషన్

ప్రజాశక్తి-అనంతపురం

ఇండియా వేదిక నుంచి అనంతపురం పార్లమెంట్‌కు కాంగ్రెస్ అభ్యర్థిగా వజ్జల మల్లికార్జున బుధవారం నాడు నామినేషన్ దాఖలు చేశారు. ఇండియా వేదిక మద్దతుదారుల సందడి నడుమ భారీ ర్యాలీతో ఆయన నామినేషన్ వేశారు. ఇండియా వేదిక అనంతపురం అర్బన్ సిపిఐ ఎమ్మెల్యే జాఫర్ తదితరులతో కలిసి ఆయన జిల్లా ఎన్నికల అధికారి వినోద్‌కుమారుకు నామినేషన్ పత్రాలను అందించారు. అంతకుముందు సప్తగిరి సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు అభిమానుల నడుమ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇండియా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎండి.ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపితోనే ప్రజా సంక్షేమం

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య - అభిమానుల నడుమ నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

వైసిపితోనే ప్రజా సంక్షేమం సాధ్యమని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య పేర్కొన్నారు. బుధవారం నాడు ఆయన వైసిపి అభిమానుల నడుమ నామినేషన్‌ను దాఖలు చేశారు. పార్టీ కార్యాలయం నుంచి వాల్మీకి సర్కిల్ వరకు ర్యాలీ చేపట్టారు. వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి ర్యాలీని ప్రారంభించారు. కార్యకర్తలు, నాయకులు వేలాదిగా ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. ప్రజలకు అభివాదం చేస్తూ రంగయ్య ముందుకు సాగారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలంటూ ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఆర్ఓ రాణి సుష్మితకు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉమామహేశ్వర నాయుడు, కోనాపురం గంగాధర్, స్వామి ములుగునూరు తిమ్మరాయుడు, గోళ్ల సూరి తదితరులు పాల్గొన్నారు.

జోరుగా నామినేషన్లు

నామినేషన్ దాఖలకు గురువారంతో గడువు ముగియనుండడంతో వివిధ పార్టీల అభ్యర్థులు బుధవారం జోరుగా నామినేషన్లు దాఖలు చేశారు. వైసిపితో పాటు టిడిపి అభ్యర్థి సురేంద్రబాబు, కాంగ్రెస్ అభ్యర్థి రాంభూపాల్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థులుగా తగ్గపర్తి రమణ, బలిజ లక్ష్మీనారాయణ, కురువ బుక్కన్న, భీమారావు భరత్ పార్టీ తరఫున నూతన వెంకటేశు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆర్ఓ రాణిసుస్మిత తెలిపారు.

ర్యాలీలో అభివాదం చేస్తున్న వైసిపి అభ్యర్థి తలారి రంగయ్య

1 నుంచి సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్

తాడిపత్రి : క్రీడలను ప్రోత్సహించడమే ధ్యేయంగా వేసవి సెలవులను దృష్టిలో ఉంచుకొని రాయలసీమ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్‌డిటి) ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా క్రికెట్ శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా తాడిపత్రి పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో క్రికెట్ శిక్షణ శిబిరాన్ని మే 1 నుంచి 21వ తేదీ వరకూ ఉదయం, సాయంత్రం వేళల్లో నిర్వహిస్తున్నట్లు తాడిపత్రి ఆర్‌డిటి క్రికెట్ కోచ్ భార్గవ్ తెలిపారు. తాడిపత్రి పరిసర ప్రాంతాల్లో ఉంటున్న ఆసక్తి కలిగిన 8 నుంచి 16 ఏళ్ల లోపు బాల, బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భార్గవ్ కోరారు. 93476 40651, 90599 69794 ఫోన్ నెంబర్లను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

గడ్డివామి దగ్ధం

చిలమత్తూరు : మండల పరిధిలోని లాలేపల్లికి చెందిన రైతు శ్రీరామప్ప గడ్డివాము అగ్నికి ఆహుతయింది. ఫైర్ ఇంజన్ వచ్చి మంటలు ఆర్పేలోపు శ్రీరామప్పకు సంబంధించిన రూ. 50 వేలు విలువ చేసే గడ్డివాము కాలి బూడిదైంది. వేసవిలో పశుగ్రాసం దగ్ధం అవడంతో రైతు నష్టపోయాడు. ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం అందజేసి తనను ఆదుకోవాలని కోరాడు.

కూటమికి గిరిజన జాతిహక్కుల సంక్షేమ సంఘం మద్దతు

ప్రజాశక్తి-అనంతపురం

హిందూపురం టిడిపి పార్లమెంట్ అభ్యర్థి బికె.పార్థసారథిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన జాతి హక్కుల సంక్షేమ సంఘం నాయకులు కలిశారు. వచ్చే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు తమ మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు హరిలాల్ నాయక్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రంజిత్, నాయక్, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు అంజనాయక్ ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షుడు కిరణ్ నాయక్, పెనుగొండ డివిజన్ అధ్యక్షుడు ప్రశాంత్ నాయక్, శరత్ నాయక్, అడ్వయిజర్ శివ తదితరులు బికె.పార్థసారథిని కలిసి వచ్చే ఎన్నికల్లో తమ ఉంటుందని వారు తెలియజేశారు. టిడిపి, బిజెపి, జనసేన కూటమి అధికారంలో వచ్చేలా గిరిజనులు పని చేస్తారన్నారు. గత ఐదు సంవత్సరాలుగా గిరిజనులకు అన్ని విధాలా అన్యాయం జరిగిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో గిరిజనుల హక్కులను కాపాడుకోవడం కోసం కూటమికి మద్దతు ఇస్తున్నట్లు తెలియజేశారు.

బికె పార్థసారథికి మద్దతు తెలుపుతున్న గిరిజన జాతిహక్కుల సంక్షేమ సంఘం నాయకులు

మొదటి పేజీ తరువాయి

కలహాల కూటమి..!

అందుతున్నది ప్రశ్నార్థకంగానే ఉంది. ఎందుకంటే అక్కడ టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఉన్న పరిటాల శ్రీరామ్ రాప్తాడు నియోజకవర్గంపైనా దృష్టి సారించాల్సి ఉంటుంది. ఎందుకంటే అక్కడ ఆయన తల్లి పరిటాల సునీత బరిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో తల్లి సునీత విజయం కోసం శ్రీరామ్ పని చేయాల్సిన పరిస్థితులు ఉన్నాయి. అది చూస్తూ ధర్మవరం బాధ్యతలు ఏ మేరకు చూడటం సాధ్యం అవుతుందన్నది ప్రశ్నార్థకంగానే ఉంది.

పోటీలో పరిపూర్ణానంద

హిందూపురం పార్లమెంటు సీటు విషయంలో టిక్కెట్టు ఆశించిన పరిపూర్ణానంద స్వామి ఇప్పుడు అసెంబ్లీకి, పార్లమెంటుకు నామినేషన్లు స్వతంత్ర అభ్యర్థిగా వేశారు. నామినేషన్ల సమయంలో నేరుగా ఆయన టిడిపిపైనే ఆరోపణలు చేయడం గమనార్హం. మతపరంగా ఆలోచించి తనకు టిక్కెట్టు ఇవ్వలేదని, దానికి బాలకృష్ణ బాధ్యుడంటూ చెప్పడం చర్చనీయాంశం అవుతోంది. మతపరంగా ఆలోచించి తనకు టిక్కెట్టు ఇవ్వలేదని మతాల మధ్య చిచ్చుపెట్టే విధంగా వ్యాఖ్యాలు చేస్తున్నారన్న ఆరోపణలు ఆయనపై వెల్లువెత్తుతున్నాయి. టిక్కెట్టు దక్కకపోవడంపై బిజెపిని ప్రశ్నించకుండా మతపరంగా ప్రజల మధ్య చిచ్చుపెట్టి లబ్ధిపొందే ప్రయత్నం చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై బిజెపి, టిడిపి రెండు పార్టీల నేతలు ఎవరూ స్పందించలేదు. తాను మాత్రం రెండు స్థానాల్లో పోటీలో ఉంటానని పరిపూర్ణానంద గట్టిగానే చెబుతున్నారు.

అట్టహాసంగా నామినేషన్లు

రాయదుర్గం పది, ఉరవకొండ పది నామినేషన్లు పడ్డాయి. తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గానికి తొమ్మిది, శింగనమల నాలుగు, గుంతకల్లు నియోజకవర్గం 13 నామినేషన్లు పడ్డాయి. ఇప్పటి వరకు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి చూస్తే అనంతపురం జిల్లాలో ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలకు కలిపి 175 నామినేషన్లు పడ్డాయి. ఇందులో వ్యక్తుల వారీగా చూస్తే 125 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. సత్యసాయి జిల్లా వరకు చూస్తే బుధవారం రోజు హిందూపురం పార్లమెంటుకు ఆరు నామినేషన్లు వేయగా, ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలకు కలిపి 32 నామినేషన్లు దాఖలయ్యాయి.

ఉపాధి, తాగునీటిపై ప్రత్యేక దృష్టి

మండలంలోనూ 5 వేల మందికి తక్కువ కాకుండా కూలీలకు ఉపాధి పనులు కల్పించాలని ఆదేశించారు. కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా ఉపాధి పనులపై కూలీలకు అవగాహన కల్పించి పనులకు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాభావ, వేసవి పరిస్థితులు ఉన్న నేపథ్యంలో అన్ని తాగునీటి పథకాలు, చేతిపంపులను, ఓఅండ్ఎం పథకాలు పనిచేసేలా చూడాలన్నారు. 2,3 రోజుల్లోపు ఈ పథకాల పునరుద్ధరణ పనులు చేపట్టి నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని ఉరవకొండ, విడపనకల్లు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల్లో నీటి నిల్వ తగ్గిన నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో అదనపు బోర్లను వేశామన్నారు. వాటికి కనెక్షన్లు ఇచ్చి నీటి సమస్య లేకుండా చూడాలన్నారు. జిల్లాలో తాగునీటి సరఫరాకు సంబంధించి రోజు వారీగా రిపోర్టులను అందజేయాలన్నారు. జిల్లాలో 10 గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నట్లు తెలియజేశారు. తాగునీటి సమస్యలను ఎప్పటికప్పుడు పెండింగ్ ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో డ్వామా పీడీ వేణుగోపాల్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహసాన్‌బాషా, ఉపాధి హామీ ఏపీవోలు, ఏపీడీలు, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈలు, డిఈలు, ఏఈలు పాల్గొన్నారు.

సత్యసాయి సేవలు స్ఫూర్తిదాయకం

లిక్విడ్ లవ్ అనే రెండు యాప్‌లను ప్రారంభించారు. తర్వాత గవర్నర్ మాట్లాడుతూ మనిషి సన్మార్గంలో పయనించడానికి ప్రాచీన గ్రంథాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. సత్యసాయి సన్మార్గ బోధనలతో పాటు ప్రపంచవ్యాప్తంగా సేవాసమితుల ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేయడం గొప్ప విషయం అన్నారు. అనంతరం రాజ్ కుమార్ భారతి ఆధ్వర్యంలో కర్ణాటక సంగీత కచేరి నిర్వహించారు. తిరిగి సాయంత్రం నిర్వహించిన సంగీత ఘన కచేరి భక్తులను అమితంగా అలరించింది.

కేరళ గవర్నర్‌ను కలిసిన జిల్లా ఎస్పీ

పుట్టపర్తి రూరల్: శ్రీ సత్య సాయిబాబా ఆరాధన ఉత్సవాలను తిలకించడానికి వచ్చిన కేరళ గవర్నర్ మహమ్మద్ ఖాన్‌ను శ్రీ సత్య జిల్లా ఎస్పీ మాధవరెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు. పుట్టపర్తి డీఎస్పీ వాసుదేవన్, ఆర్డీవో భాగ్యరేఖ కూడా గవర్నర్‌ను కలిశారు. ఆయన రాక సందర్భంగా ప్రశాంతి నిలయంలో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు.

ఈనామ్‌ను రద్దు చేయాలి

కల్పించకపోవడం వల్ల దళారుల చేతుల్లో నలిగిపోతున్నారని తెలిపారు. పంటను మార్కెట్‌కు తెస్తే రైతుకు సరైన ధర రావడం లేదన్నారు. మార్కెట్‌లో మొదటి రకం టన్నుకు రూ.25 వేలు కొనుగోలు జరుగుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఈనామ్ విధానంలో రైతుల కంటే వ్యాపారస్తులకు ఎక్కువ ప్రయోజనం కలుగుతోందన్నారు. వ్యాపారులతో కొంత మంది సిండికేట్ అయి అధికారులు కుమ్మక్కై రైతుకు ద్రోహం చేస్తున్నారని తెలిపారు. చీనీ కాయలు మార్కెట్‌లో ఈనామ్ రద్దు చేసి వేలం పాట ద్వారానే అమ్మకాలు జరపాలన్నారు. తోటల్లో సూట్ తీసుకునే విధానం రద్దు చేసి సూటు (టన్నుకు 200 కేజీలు అదనంగా) చీనీ కాయలు కొనే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. ప్రస్తుతం తీసుకుంటున్న కమీషన్ 10 శాతం నుంచి 4 శాతంకు తగ్గించాలన్నారు. జిల్లాలో చీని పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి బి.చంద్రశేఖర్ రెడ్డి, రఘు తదితరులు పాల్గొన్నారు.

4

ప్రజాశక్తి
www.prajasakti.com
అనంతపురం
గురువారం 25 ఏప్రిల్ 2024

నామినేషన్ పత్రాన్ని అందజేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి

టిడిపి, వైసిపి బిజెపి తొత్తులు : ఇండియా వేదిక

ప్రజాశక్తి - పెనుకొండ రూరల్

టిడిపి, వైసిపిలు బిజెపి తొత్తులుగా మారాయని ఇండియా వేదిక నాయకులు విమర్శించారు. ఇండియా వేదిక తరపున కాంగ్రెస్ పార్టీ పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థిగా పి. నరసింహప్ప బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. టి. శ్రీధర్, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్,సిపిఐ నాయకులు బాల స్వామి, న్యాయవాది లక్ష్మీనారాయణతో కలసి నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి అపూర్వ భరత్‌కు నరసింహప్ప అందజేశారు. అనంతరం నాయకులు విలేకరులతో మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత హిందూ ముస్లింల మధ్య చిచ్చు పెట్టి దేశ సార్వభౌమాధికారాన్ని నాశనం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో టీడీపీ, వైసిపి ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతు ఇచ్చి నరేంద్ర మోడీ కాళ్లవద్ద రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాల క్రితం చేసిన అభివృద్ధే తప్ప ఇప్పటికీ ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. టీడీపీ, వైసీపీ అభ్యర్థులు నియోజకవర్గంలో రూ. 50కోట్లు పెట్టుబడి పెట్టి రూ. 500 కోట్లు సంపాదించాలనే లక్ష్యం తో పోటీ చేస్తున్నారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు హరి, పెద్దన్న, వెంకటరాముడు, రాజగోపాల్, వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు విశ్వనాథ్ రెడ్డి, గంగాధర్ తోపాటు నియోజకవర్గంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైసిపి హయాంలో అప్పులపాలైన రాష్ట్రం : పల్లె

సమావేశంలో మాట్లాడుతున్న పల్లె రఘునాథరెడ్డి

ప్రజాశక్తి - ఓబుళదేవర చెరువు

వైసిపి హయాంలో రాష్ట్రం అప్పులపాలైందని మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని మహమ్మదాబాద్ క్రాస్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పల్లె మాట్లాడారు. పుట్టపర్తి అభివృద్ధి చెందాలంటే నియోజకవర్గం టిడిపి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ఐదేళ్లలో పుట్టపర్తి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ఈసందర్భంగా వైసీపీ నుండి180 కుటుంబాలు బైరిశెట్టి నరసింహులు, పెద్ద అప్పయ్య, ఆధ్వర్యంలో టీడీపీలో చేరాయి. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ జయచంద్ర, నాయకులు పిట్టా ఓబుల్ రెడ్డి, పీట్ల సుధాకర్, అంజినప్ప, మండోజి ఆరిఫ్ ఖాన్, నిజాం, శంకర్ రెడ్డి, సౌదీ నాగరాజు, డాక్టర్ జాకీర్ అహ్మద్, పొగాకు షఫీ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి టిడిపి తోనే సాధ్యమని కూటమి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని యాద లంకపల్లి, మారాల, కష్ణాపురం గ్రామాలలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆడబిడ్డల సంరక్షణ తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ మలిరెడ్డి, నాయకులు గంగాధర్, బొట్టు కిష్టప్ప, నారాయణస్వామి, సయ్యద్ బాషా, రవీంద్ర,పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

కందికుంట ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - తనకల్లు

మండల పరిధిలోని గెమేనాయక్ పంచాయతీ అద్దానం పల్లి, నుండి టిడిపి కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ఎన్నికలప్రచారాన్ని బుధవారం చేపట్టారు. రత్నే నాయక్ తండా, బుడ్డయ్య కోట, తులసి నాయక్ తండా, నాయుని చెరువు పల్లి, గేమేనాయక్‌తండా, పోమే నాయక్ తండా, గద్దలబండ తండా, వేపులపల్లి, నల్లం వాండ్లపల్లి, తవలం గ్రామ పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమ పథకాల గురించి ఈసందర్భంగా ఆయన ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, సర్పంచి మూడేకాంతమ్మ మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు, రాజారెడ్డి, టీడీపీ నాయకులు ఈశ్వరరెడ్డి, సోంపాళ్యం నాగభూషణ, నాగేంద్రప్రసాద్, మిరాశి తోట సరోజమ్మ పాల్గొన్నారు.

కదిరి టౌన్ :ప్రజా సంక్షేమం కోసం టిడిపికి ఓటు వేయాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి ఓటర్లను కోరారు. బుధవారం కదిరి పట్టణం నిజాంవలి కాలనీ 13వ వార్డులో టిడిపి అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఉమ్మడి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అందించబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు. అదే విధంగా కందికుంట యశోదమ్మ పట్టణంలోని 3వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె ఎస్ బహావుద్దీన్, ఎం ఎస్ ఫయాజ్ అలీ ఖాన్, మహబూబ్ బాషా, ఆల్ఫా ముస్తఫా, క్రిష్టప్ప, జనసేన పార్టీ ఇంచార్జీ భైరవ ప్రసాద్, దేశం పార్టీ నాయకులు బండారు మనోహర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో 'కందికుంట' తదితరులు



నేతన్న కేంద్రం.. ధర్మవరం నియోజకవర్గం

◆ పట్టుచీరల తయారీలో ప్రత్యేక గుర్తింపు ◆ అభ్యర్థి గెలుపులో నేతన్నల ఓట్లే కీలకం

◆ రాజకీయంగా పలువురికి అవకాశం ఇచ్చిన కేంద్రం ◆ ప్రస్తుతం 16వ సారి ఎన్నికలు

అనంతపురం జిల్లాలో ధర్మవరం నియోజకవర్గాన్ని ప్రత్యేక గుర్తింపు ఉంది. చేనేత కేంద్రంగా రాష్ట్ర స్థాయిలో గుర్తింపును తెచ్చుకుంది. ఇక్కడి నుంచి ప్రజాప్రతినిధులుగా ఎన్నిక కావాలంటే నేతన్నల ఓట్లే కీలకం. ధర్మవరం నియోజకవర్గంలో 40శాతం మంది చేనేత వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నారంటే ఆ పరిశ్రమకు ఎంతటి ప్రాధాన్యత ఉందో తెలుసుకోవచ్చు. చేనేత సంఖ్య ఎక్కువగా ఉన్నా రాజకీయంగా వారి పాత్ర తక్కువనే చెప్పాలి. ఇప్పటి వరకు చేనేత సామాజిక వర్గానికి చెందిన వారెవరూ ఎమ్మెల్యేగా ధర్మవరం నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించలేదు. నియోజకవర్గంలోని మండలాల్లో మాత్రం ఎక్కువ మంది వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. నియోజకవర్గంలో 1952 నుంచి శాసనసభకు ఎన్నికలు జరిగాయి. ఇక్కడి నుంచి 11 మంది శాసనసభ్యులుగా అసెంబ్లీలోకి అడుగుపెట్టారు. చాలా వరకు ఈ నియోజకవర్గం నుంచి కొత్త వారు శాసనసభకు వెళ్లారు.

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

మొదటి శాసనసభ్యుడు కాశెట్టిశ్రీనివాసులు.

ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత 1952లో ధర్మవరం నియోజకవర్గానికి ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ధర్మవరం నియోజకవర్గం నుంచి కాశెట్టి శ్రీనివాసులు కెఎస్‌పిపి పార్టీ తరపున పోటీచేసి గెలిచారు. కాంగ్రెస్‌పార్టీకి చెందిన వెంకటరెడ్డిపై 16056 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

ఇప్పటి వరకు శాసనసభ ఎన్నికలలో గెలిచిన అభ్యర్థులు వీరే...

క్రసం	సం	విజేత	పార్టీ
1.	1952	కాశెట్టి శ్రీనివాసులు	కేఎస్‌పీపీ
1.	1955	పప్పూరురామాచార్యులు	ఐఎన్‌పీ
2.	1955	శాంతప్ప	ఐఎన్‌పీ
3.	1962	పి.వి.చౌదరి	ఐఎన్‌సీ
4.	1967	పి.వెంకటేషన్	ఎస్‌డబ్ల్యూఏ
5.	1972	పి.వి.చౌదరి	ఐఎన్‌సీ
6.	1978	జి.నాగిరెడ్డి	ఐఎన్‌సీ(ఐ)
7.	1983	జి.నాగిరెడ్డి	ఐఎన్‌డీ
8.	1985	జి.నాగిరెడ్డి	టీడీపీ
9.	1989	జి.నాగిరెడ్డి	టీడీపీ
10	1994	జి.వెంకటనాయుడు	టీడీపీ
11.	1999	కె.సూర్యప్రతాప్‌రెడ్డి	ఐఎన్‌సీ
12.	2004	జి. జయమ్మ	టీడీపీ
13.	2009	కె.వెంకటరామిరెడ్డి	ఐఎన్‌సీ
14.	2014	జి.సూర్యనారాయణ	టీడీపీ
15	2019	కె. వెంకటరామిరెడ్డి	వైసిపి

టిడిపి ఆవిర్భావంతో మారిన రాజకీయ సమీకరణాలు

టిడిపి ఆవిర్భావం తర్వాత ధర్మవరం రాజకీయాలు మారాయి. అప్పటి వరకు కాంగ్రెస్ అధిపత్యం చెలాయిస్తున్న నియోజకవర్గంలో టిడిపి ఆవిర్భావంతో ఆపార్టీకి కంచుకోటగా మారింది. ప్రధాన ఓటు బ్యాంకు అయిన చేనేతలు టిడిపికి మద్దతుగా నిలుస్తూ వచ్చారు. అభ్యర్థి గెలుపోటములను శాసించే స్థాయిలో చేనేతలు ఉన్నారు. టిడిపి ఆవిర్భావం తరువాత 9 సార్లు ఎన్నికలు జరగ్గా 6సార్లు ఆ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. కేవలం రెండు సార్లు మాత్రమే కాంగ్రెస్ పార్టీ ఇక్కడ విజయం సాధించింది. ఒకసారి వైసిపి అధికారం చేపట్టింది.

4 మండలాలు, ఒక మున్సిపాల్టీ..

ధర్మవరం నియోజకవర్గం విస్తీర్ణం దృష్ట్యా పెద్దది. ధర్మవరం పట్టణంతోపాటు ధర్మవరం రూరల్, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాలు నియోజకవర్గ పరిధిలో ఉన్నాయి. పట్టణంలో ఎక్కువశాతం చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తుండగా గ్రామాల్లో ఎక్కువ మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. 2009కి పూర్వ ధర్మవరం నియోజకవర్గంలో యల్లనూరు, పుట్లూరు మండలాలు ఉండేవి. నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా యల్లనూరు, పుట్లూరు మండలాలు శింగనమల నియోజకవర్గంలోకి వెళ్లగా కదిరి నియోజకవర్గంలోని బత్తలపల్లి ధర్మవరంలో కలిసింది.

ధర్మవరం పట్టుచీరలు

ధర్మవరం నుంచి ఎక్కువసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన నాగిరెడ్డి

పాత, కొత్త నాయకుల ప్రాతినిధ్యం

ధర్మవరం నియోజక వర్గంలో శాసన సభ్యులుగా ఎన్నికైన వారిని చూస్తే పాత, కొత్త కలయిక కన్పిస్తుంది. ఇక్కడి నుంచి గుర్తింపు పొందిన సీనియర్ నాయకులతోపాటు, కొత్త వారు కూడా ఆయా పార్టీల తరపున ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఇప్పటివరకు 16 సార్లు శాసనసభ ఎన్నికలు జరిగాయి. ప్రస్తుతం 16వ శాసనసభ ఎన్నికలు జరుగుతున్నాయి. ధర్మవరం నియోజకవర్గం నుంచి అత్యధికంగా గరుడమ్మగారి నాగిరెడ్డి గెలుపొందారు. నాలుగు పర్యాయాలు ఈయన ధర్మవరం నుంచి టిడిపి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1989లో నాగిరెడ్డి ప్రత్యర్థి ఐ.నారాయణ స్వామిపై 40,421ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన అభ్యర్థి ఇప్పటి వరకు నాగిరెడ్డే. ఇక 1994లో టీడీపీ తరపున పోటీచేసిన గుత్తావెంకటనాయుడు తన ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి సూర్యప్రతాప్‌రెడ్డిపై 1070 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఇది నియోజకవర్గంలో అత్యల్ప మెజార్టీగా ఉంది.

ప్రస్తుత ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ఒక ఈవీఎంలో ఎన్ని ఓట్లు నమోదవుతాయి..?

ఒక ఈవీఎంలో ఎన్ని ఓటు నమోదు అవుతాయనే ఆసక్తి అందరిలో ఉంటుంది. ఒక ఈవీఎంలో 64 మంది అభ్యర్థుల వివరాలు మాత్రమే పొందుపరచవచ్చు. ఏ నియోజకవర్గంలోనైనా అంతకు మించి అభ్యర్థులు బరిలో నిలిస్తే మాత్రం సాధారణ బ్యాలెట్ పేపరు పద్ధతిని ఉపయోగించాల్సి వస్తుంది. ఈ పద్ధతిలో ఇబ్బందులు వస్తాయనుకుంటే రెండో ఈవీఎంను ఏర్పాటు చేస్తారు. ఈవీఎంలో నిక్షిప్తమైన సమాచారం. పది సంవత్సరాల వరకు నిల్వ ఉంటుంది.

మీకు తెలుసా

ఎవరూ నచ్చకుంటే నోటా..!

◆ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో ఎవరిపైనా తనకు విశ్వాసం లేకపోయినా తన అభిప్రాయాన్ని తెలపడానికి బ్యాలెట్ యూనిట్లో చివరగా 'నోటా' బటన్‌ను ఏర్పాటు చేశారు. నన్ ఆఫ్ ది ఆబోవ్ (పైవేవీ కాదు) అనే ఆంగ్ల పదాలను కలుపుతూ నోటాగా పిలుస్తారు. ఎన్నికల్లో నమోదైన ఓట్లలో 30 శాతం అంతకుమించి ఇవి నమోదైతే ఎన్నికను నిలిపేయడంతో పాటు స్థానంలో కొత్తగా ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేస్తారు. దీంతో నోటా ఓట్లు 20శాతం కంటే ఎక్కువ నమోదైన ఎన్నికల్లో నిలబడిన అభ్యర్థులు మళ్లీ పోటీ చేయడానికి అనర్హులవుతారు. మళ్లీ కొత్త నోటిఫికేషన్‌తో ఎన్నిక నిర్వహించి ప్రజాప్రతినిధిని ఎన్నుకోవాల్సి ఉంటుంది. 1976 కాలిఫోర్నియా ఎన్నికల్లో 'నోటా' విధానాన్ని ప్రవేశపెడితే. మన దేశంలో 'నోటా' ను అమల్లోకి తీసుకురావాలని 2013లో సుప్రీం కోర్టు రూలింగ్ ఇచ్చింది.

రోడ్డు ఒకటి.. రాష్ట్రాలు రెండు..!

రెండు రాష్ట్రాలకు సరిహద్దుగా ఉన్న తారురోడ్డు

అమరాపురం మండలంలో ఓ రోడ్డు రెండు రాష్ట్రాలకు సరిహద్దుగా మారింది. అమరాపురం నుంచి శిరకు వెళ్లే ప్రధాన రహదారికి హెచ్చీఎన్ కాలనీ ఒకవైపు, మరోవైపు కర్నాటకలోని లక్కనహాళి ఉంది. ఎన్నికల సమయంలో సరిహద్దు గ్రామాలు నాయకులకు చాలా ఉపయోగపడుతున్నాయి. ఆంధ్రలో ఎన్నికలు జరిగినప్పుడు ఓటర్లకు ప్రలోభ పెట్టడానికి తాయిలాలు, మద్యం, డబ్బు తదితర వాటిని పంచే సమయంలో ఆంధ్ర పోలీసులు వస్తే రోడ్డు దాటి కర్నాటక ప్రాంతంలోకి ప్రవేశిస్తారు. జూదం, మట్కాలాంటివి రోడ్డు పక్కన జరుగుతున్నప్పుడు ఆ ప్రాంత పోలీసులు వస్తే తెలివిగా సరిహద్దు దాటుతుంటారు.

ప్రజాశక్తి - మడకశిర

నేడు మక్బూల్ నామినేషన్

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ గురువారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. నామినేషన్ కార్యక్రమానికి సంబందించి మక్బూల్ బుధవారం నియోజకవర్గంలోని మండలాల నాయకులతో సమీక్ష నిర్వహించారు. యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పోర్ట్స్ అథారటీ (శాప్) ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యే నామినేషన్ కార్యక్రమానికి దాదాపు లక్ష మంది జనాభా స్వచ్ఛందంగా తరలిరావాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ సమీక్షలో హిందూపురం పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

అట్టహాసంగా కేతిరెడ్డి నామినేషన్

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

ధర్మవరం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి బుధవారం అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. అంతకు ముందు పట్టణంలో భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం కేతిరెడ్డి ఆర్డీవో కార్యాలయంలోని నామినేషన్ కేంద్రంలో నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమానికి 40వార్డుల నుండి చేనేతలు పెద్ద ఎత్తున హాజరై మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్‌కాచర్ల లక్ష్మి, వైసిపి చేనేత విభాగం, రాష్ట్ర కో ఆర్డినేటర్ గడ్డం శ్రీనివాసులు నేత, వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, దాశెట్టి నాగరాజు, కాచర్ల అంజి, నీలూరిప్రకాష్, దాసరి లక్ష్మీనారాయణ, బీరే కేశవ, కాచర్లఅంజి, గుర్రం రాజ, సిద్దిరాజేష్, గడ్డం రంగ, బుడగల శంకర, గుద్దిటి సోమదాస్ తదితరులు పాల్గొన్నారు.

భారీర్యాలీలో పాల్గొన్న కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, తదితరులు

కాలవ నామినేషన్ కార్యక్రమానికి బయల్దేరిన తెలుగు తమ్ముళ్లు

'కాలవ' నామినేషన్‌కు తరలిన తెలుగుతమ్ముళ్లు

ప్రజాశక్తి-బొమ్మనహాళ్

రాయదుర్గం నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులు బుధవారం నామి నేషన్ దాఖలు చేస్తున్న నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాల నుంచి తెలుగుతమ్ముళ్లు పెద్దఎత్తున రాయదుర్గం తరలివెళ్లారు. టిడిపి మండల కన్వీనర్ బలరామిరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పసుపు జెండాలు చేతబూని వివిధ వాహనాల్లో ర్యాలీగా బయల్దేరి వెళ్లారు. వారు మాట్లాడుతూ గత ఐదేళ్లలో వైసిపి నాయకులు చేసిన అరాచకాలు, అక్రమాలతో టిడిపికి ప్రజల్లో ఆదరణ భారీగా పెరిగిందని తెలిపారు. ఎన్నికల్లో టిడిపి అత్యధిక స్థానాల్లో విజయం సాధించి చంద్రబాబు సిఎం కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. వెళ్లిన వారిలో కేశవరెడ్డి, బసప్ప, హనుమంతరెడ్డి, కేశవ, నవీన్, సైకిల్ షావు హనుమంతు, సంగప్ప, పెద్ద రామన్న, మల్లికార్జున ఉన్నారు.

వైసిపి అభ్యర్థుల నామినేషన్‌కు తరలిన శ్రేణులు

ప్రజాశక్తి-నార్పల

శింగనమల అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి వీరాంజనేయులు బుధవారం నామినేషన్ దాఖలు చేస్తున్న నేపథ్యంలో నార్పలతో పాటు మండలంలోని వివిధ గ్రామాల నుంచి ఆ పార్టీ నాయ కులు, కార్యకర్తలు వాహనాల్లో పెద్దఎత్తున శింగనమలకు తరలి వెళ్లారు. అలాగే అనంతపురం పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి శంకర నారాయణ నామినేషన్ వేస్తున్న సందర్భంగా వైసిపి శ్రేణులు పెద్దఎత్తున అనంతపురం తరలివెళ్లారు. వైసిపి నాయకులు అంతర్గత విభేదాలను పక్కనపెట్టి వర్గాలకు అతీతంగా వీరాంజనేయులు నామినేషన్ కార్యక్రమానికి తరలివెళ్లడం గమనార్హం.

వైభవంగా సంగమేశ్వరుని రథోత్సవం

బొమ్మనహాల్ : మండలంలోని సింగానహళ్లి గ్రామ సమీపంలో వేదవతి ఒడ్డున మూడుపాయల కలయికలో వెలసిన సంగమేశ్వరస్వామి రథోత్సవం బుధవారం కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేదపండితులు 3 రోజుల నుంచి సంగమేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. బుధవారం సాయంత్రం 4 గంటలకు సంగమేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాన్ని 40 అడు గుల రథంలో కొలువుదీర్చి ఆలయ వీధుల గుండా మేళతాళాలు, భక్తుల శివనామ స్మరణ మధ్య ఊరేగించారు. రథోత్సవాన్ని తిలకించడానికి కర్నాటక, ఆంధ్ర రాష్ట్రాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. గ్రామ సర్పంచి కృష్ణ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన ప్రసాదం ఏర్పాటు చేశారు.

వెంకట శివుడు యాదవ్‌ని కలిసిన 'దండు'

శింగనమల : అనంతపురం పార్లమెంట్ అధ్యక్షుడిగా నియమితులైన వెంకటశివుడుయాదవ్‌ని బుధవారం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు అనంతపురం నగరంలోని మాసినేని గ్రాండ్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు తెలుగు యువత ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, దాసరి గంగాధర్, కుళ్లాయప్ప, ఆదినారాయణ, బండి పరుశు రాం, బెస్త నారాయణస్వామి, ప్రసాద్‌నాయక్, మల్లికార్జున, దాసరి వెంకటరమణ, సురేష్‌యాదవ్, తలారి తిప్పన్న, మహ్మద్ గౌస్, దండు ప్రకాష్, జంపుంశెట్టి నవీన్, రంగస్వామి, పుల్లయ్య, ముని, శివ, రాజశేఖర్ నాయక్ ఉన్నారు.

సమస్యాత్మక గ్రామాల్లో పోలీసు కవాతు

ప్రజాశక్తి-రాయదుర్గం

ఎన్నికల నేపథ్యంలో గుమ్మఘట్ట మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన భూపసముద్రం, బేలోడు, కలుగోడులో బుధవారం కళ్యాణదుర్గం డీఎస్పీ బి. శ్రీనివాసులు సారథ్యంలో పోలీసులు కవాతు నిర్వహించారు. డీఎస్పీ ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ గొడవలు, అల్లర్లు లేని హింస రహిత ఎన్నికల నిర్వహణే తమ లక్ష్యం అన్నారు. ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవా లన్నారు. ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు వేసేలా పరిస్థితులను కల్పించడమే లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో గుమ్మఘట్ట ఎస్ఐ ఎం.వెంకటేశ్వర్లు, సరిహద్దు భద్రతా దళం ఎస్ఐ కుల్దీప్‌సింగ్‌రాథోడ్, పోలీసు, బిఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

అత్యుత్తమ మార్కులు సాధించిన విశ్వభారతి పాఠశాల విద్యార్థులు సాయి శృతి, సౌమ్య, ప్రణీతశ్రీ, రోహిత్ సాయి వర, తనుశ్రీ

'పది' ఫలితాల్లో 'విశ్వ భారతి' విజయకేతనం

ప్రజాశక్తి-అనంతపురం

పదో తరగతి ఫలితాల్లో నగరంలోని కొవ్వూర్‌నగర్‌లో ఉన్న విశ్వభారతి పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. లక్ష సంహిత 595 మార్కులతో జిల్లా స్థాయిలో ప్రతిభ చాటింది. సాయి శృతి 594, సౌమ్య 594, ప్రణీతశ్రీ 592, రోహిత్ సాయి వర్మ 592, తనుశ్రీ 590 మార్కులు సాధించారు. కరస్పాండెంట్ అనసూయదేవి మాట్లాడుతూ 30 ఏళ్లుగా నాణ్యమైన విద్యను అందిస్తూ ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. హైస్కూల్ హెచ్ఎం ఆశా సుల్తానా, ప్రైమరీ హెచ్ఎం సుగుణాకర్, ఉపాధ్యాయులు విద్యార్థులు, వారి తల్లిదండ్రులను అభినందించారు.

సత్యసాయి శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

సత్యసాయిబాబా శతాబ్ది ఉత్సవాలను 2025–26లో రెండేళ్లపాటు దేశవ్యాప్తంగా ఉన్న సేవాసమితిల ద్వారా ఘనంగా నిర్వహించనున్నట్లు సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్ పేర్కొన్నారు. బుధవారం సత్యసాయి 13వ ఆరాధన ఉత్సవాలలో భాగంగా సత్యసాయి హిల్‌వ్యూ స్టేడియంలో మహా నారాయణ సేవలో భాగంగా అన్నదాన ప్రసాదాలతోపాటు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి ఏటా ఏప్రిల్ 24న సత్యసాయి ఆరాధన ఉత్సవాలు జరుపుకుంటున్నామన్నారు. ఈరోజు దాదాపు 20వేల మంది భక్తులు మండుటెండలను లెక్కచేయకుండా వేడుకలలో పాల్గొనడం బాబాపై ఉన్న ప్రేమానురాగాలే కారణమన్నారు. 100 సంవత్సరాల బాబా జయంతిని ఘనంగా నిర్వహించడానికి ట్రస్టు ద్వారా తగిన ఏర్పాట్లు చేపట్టామన్నారు. సత్యసాయి బాబా చేపట్టిన సేవా కార్యక్రమాలు ట్రస్టు కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నాగానంద్, చక్రవర్తి, అఖిలభారత సత్య సాయి సేవా సంస్థల అధ్యక్షులు నిమిష్ పాండే తదితరులు పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ చేస్తున్న రత్నాకర్

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి - కదిరి టౌన్

పది ఫలితాలలో కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తాచాటారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న చరిత శ్రీ 583, రీమా తబసుమ్ 583 మార్కులు సాధించారు. అందులో 287 మంది పరీక్ష రాయగా 256 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఫర్హాన 576 మార్కులు సాధించారు. కదిరి పట్టణం వీవర్స్ కాలనీ మున్సిపల్ హైస్కూల్ కు చెందిన విద్యార్థులు ఎస్ జ్ఞాన శ్రీ 572, ఎం హర్షిత 572 , కే తరుణ్ కుమార్ రెడ్డి 559, జి శరత్ 551, మహమ్మద్ సాహిత్ మాలిక్ 549, భరత్ కుమార్ 545, ఇస్మాయిల్ 544 మార్కులతో సత్తా చాటారు. అందులో మొత్తం 150 విద్యార్థులు పరీక్ష రాయగా 128 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ మేరకు ప్రధానోపాధ్యాయుడు నాగరాజు మాట్లాడుతూ మున్సిపల్ హై స్కూల్ కు చెందిన విద్యార్థులు ప్రతిఏటా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని అందుకు ఉపాధ్యాయులు కృషి ఎనలేనిదని అన్నారు. మండల విద్యాధికారి చెన్నకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదిలో ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. కదిరి పట్టణం రూరల్ మండల వ్యాప్తంగా 1005 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 855 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు .

ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వ సతీమణి ప్రచారం

వజ్రకరూరు : ఉరవకొండ నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డికి మద్దతుగా బుధవారం ఆయన సతీమణి వై.భువనేశ్వరి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె వజ్రకరూరులో స్థానిక వైసిపి నాయకురాళ్లతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వైసి విశ్వను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అలాగే జగన్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ప్రచారంలో పెద్ద సంఖ్యలో వైసిపి మహిళా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వజ్రకరూరులో ప్రచారం చేస్తున్న భువనేశ్వరి

ముట్టాలలో పోలీసుల గ్రామసభ

ఆత్మకూరు : ఎన్నికల నేపథ్యంలో బుధవారం అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకట శివారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని సమస్యాత్మక గ్రామమైన ముట్టాలలో పోలీసులు గ్రామసభ నిర్వహించారు. అలాగే పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఎలాంటి గొడవలకు పోకూడదని, బెల్ట్ షాపులు నిర్వహించ కూడదని, చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొంటే కఠినంగా తప్పవని ప్రజలను హెచ్చరించారు. గ్రామసభలో స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

రైలింజిన్ల నిర్వహణలో గుత్తి సిబ్బంది భేష్

గుత్తి : రైల్వే ఎలక్ట్రికల్ ఇంజిన్ల నిర్వహణలో గుత్తి డీజిల్ లోకో షెడ్ ఉత్తమ ప్రతిభ చాటింది. ఇండియన్ రైల్వేస్‌లో త్రీ ఫేస్ 9 ఎలక్ట్రికల్ ఇంజిన్ల నిర్వహణలో గుత్తి డీజిల్ లోకో షెడ్ ప్రతిభ చూపడంతో దేశంలో రెండో స్థానం దక్కింది. ఈ మేరకు బుధవారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ సికింద్రాబాద్‌లో గుత్తి డీజిల్ షెడ్ సీనియర్ ఇంజినీర్ రమేష్‌కు షీల్డ్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో అధికారులు మిత్రా, ధర్మేంద్రకుమార్, పాపారావు పాల్గొన్నారు.

షీల్డ్ అందుకుంటున్న గుత్తి డీజిల్ లోకో షెడ్ ఇంజనీర్ రమేష్

లక్ష్మీశ్రావణి (595) నిశాంత్‌రెడ్డి (594)

నారాయణ విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి-అనంతపురం

పదో తరగతి పరీక్షల ఫలితాల్లో నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు సత్తా చాటారు. 8 బ్రాంచిల నుంచి 489 మంది పరీక్షలు రాయగా అందరూ పాసై వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. లక్ష్మీశ్రావణి 595, నిశాంత్‌రెడ్డి 594, ప్రతాపరెడ్డి 592, ఆశ్రిత 591,అబూ సాజిద్ 591, హాసిని 590 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను నారాయణ విద్యాసంస్థల ఎజిఎం రమేష్‌బాబు, ప్రిన్సిపల్ శ్రీధర్, సిసిఏ ప్రేమసాగర్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి సుధాకర్‌రెడ్డి అభినందించారు.

ఎజిఎం రమేష్‌బాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న సిబ్బంది

ఇంటర్ ఫలితాల్లో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-అనంతపురం

రాష్ట్రాలు ఏవైనా ఫలితాల్లో నంబర్ వన్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు అని కరస్పాం డెంట్, ప్రిన్సిపల్ సుబ్బారెడ్డి, ప్రతాపరెడ్డి తెలిపారు. తెలంగాణ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో మా పూర్వవిద్యార్థులు జూనియర్ ఇంటర్‌లో పి.ప్రదీప్‌కుమార్‌రెడ్డి 466/470, కె.బాలవర్ధన్‌రెడ్డి 464/470, యు.హనిత్ 462/470 మార్కులు సాధించారని తెలిపారు. ఎపిలోనే కాక తెలంగాణలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు.

ఆర్ఓ అపూర్వ భరత్ కు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న సవితమ్మ

టిడిపితోనే అభివృద్ధి సాధ్యం : సవితమ్మ

సోమందేపల్లి : టిడిపితోనే రాష్ట్రాభి వృద్ధి సాధ్యమని ఆపార్టీ పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె కూటమి బుధవారం కూటమి నాయకులతో కలిసి నామినేషన్ వేశారు. అంతకు ముందు పెనుకొండ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. టీడీపీ ఎంపీ అభ్యర్థి బి. కె. పార్థసారథి, నియోజకవర్గం పార్టీ పరిశీలకులు డాక్టర్ నరసింహ రావు, సవితమ్మ భర్త వెంకటేశ్వర్ రావు, న్యాయవాది విశ్వనాథ్ తో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారి అపూర్వ భరత్ కు నామినేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం సవితమ్మ మీడియాతో అభివృద్ధి అంటేనే తెలుగు దేశం పార్టీ అని అన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలనను అంతమొందించేందుకు ప్రజలు సిద్ధంగా వున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతు రుణమాఫీ, ప్రత్యేకహోదా

ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్ రెడ్డి

ప్రజాశక్తి-బెళుగుప్ప

కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, ఎపికి ప్రత్యేకహోదా తెస్తామని ఆ పార్టీ ఉరవకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఆయన బుధవారం స్థానిక గౌరసంద్రమారెమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే వైసిపి, టిడిపి నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం సర్పంచులకు నిధులు ఇవ్వకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఐదేళ్లలో ఏ ఒక్క ప్రాజెక్టును పూర్తి చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేయిస్తామన్నారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, ప్రత్యేక హోదా, రైతు పెట్టుబడి మీద 50 శాతం లాభంతో మద్దతు ధర, ఇల్లు లేని వారికి రూ. 5 లక్షలతో ఇల్లు, కేజీ నుంచి పీజీ వరకూ ఉచిత విద్య, వృద్ధులు, వితంతువులకు రూ. 4వేలు, వికలాంగులకు రూ. 6వేల పింఛను ఇస్తామన్నారు. ఎన్నికల్లో ఆదరించి గెలిపిస్తే మీకు అందుబాటులో ఉండి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఆయన వెంట మండల కన్వీనర్ బాబుసాబ్, ఆవుల రమేష్, సోయబ్, పామన్న, యోగానంద, చంద్రశేఖర్, హరి, చిన్న వీరన్న, శ్రీనివాసులు, ఎర్రిస్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.

నార్పలలో ఎస్ఐ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కవాతు నిర్వహిజ్తున్న కేంద్ర సాయుధ బలగాలు

కేంద్ర సాయుధ దళాల కవాతు

ప్రజాశక్తి-నార్పల

ఎన్నికల నేపథ్యంలో నార్పలతో పాటు మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన నడిమిదొడ్డి, ఉయ్యాలకుంటలో బుధవారం బిఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండర్ ధర్మేందర్‌సింగ్, ఎస్ఐ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసుల కవాతు, గ్రామసభలు నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి ఎంపిడిఒ కార్యాలయం వరకూ కవాతు నిర్వహించారు. నార్పలలో ప్రధాన రహదారులు, దిగుమరి రోడ్డు, తదితర కాలనీల గుండా కవాతు సాగింది. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు కవాతు నిర్వహించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటుహక్కును ప్రతి పౌరుడు స్వేచ్ఛగా వినియోగించు కునేలా ప్రశాంత వాతవరణం కల్పించడమే పోలీసుల ధ్యేయం అన్నారు. అనంతరం నార్పల క్రాస్‌లో స్థానిక పోలీసు సిబ్బందితో పాటు బిఎస్ఎఫ్ బృందాలు వాహనాల తనిఖీలు నిర్వహించారు.

జగన్ సైనికుడిని.. రాప్తాడు సేవకుడిని..!

రాప్తాడు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రకాష్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు

'నేను జగన్ సైనికుడిని.. రాప్తాడు సేవకుడిని.. జగనన్నకు మాట రానివ్వను.. నన్ను గెలిపించడానికి మీరు సిద్ధమా? అని రాప్తాడు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. రాప్తాడు అసెంబ్లీ స్థానానికి వైసిపి తరపున బుధవారం తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా నియోజకవర్గం నలుమూలల నుంచి తరలివచ్చిన వైసిపి శ్రేణులతో కలిసి రాప్తాడు నాలుగు రోడ్ల కూడలి నుంచి ర్యాలీగా తహశీల్దార్ కార్యాలయం చేరుకున్నారు. అక్కడ జడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, రూరల్ మండల జడ్పీటీసీ చంద్ర, సానే రాజా రెడ్డితో కలిసి తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆర్ఒ వసంతబాబుకు నామినేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ 50 వేల మెజార్టీతో విజయం సాధించి రాప్తాడులో వైసిపి జెండా ఎగురవేద్దాం' అని పిలుపునిచ్చారు. నా జీవితంలో కష్టార్జితమంతా పేదలకు పంచిపెట్టా. అలాంటిది నేను అక్రమంగా సంపాదించానని పరిటాల సునిత అంటోంది అయితే నా ఆస్తులు ప్రజలకు పంచడానికి నేను సిద్ధం, చంద్రబాబు, పరిటాల సునీత సిద్ధమా? అని సవాల్ చేశారు. ర్యాలీలో గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ మంగమ్మ, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్‌రెడ్డి, రాగే పరుశురాం, భానుమతి, వెన్నపూస రవీంద్రారెడ్డి, పామిడి వీరా, శివబాల, మండల కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రకాష్‌రెడ్డి నామినేషన్ ర్యాలీకి హాజరైన వైసిపి శ్రేణులు

రాయదుర్గం అభివృద్ధికి కృషి చేస్తా

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులు

ప్రజాశక్తి-రాయదుర్గం

రాష్ట్రంలోని అభివృద్ధి చెందిన ప్రాంతాలకు తీసిపోని విధంగా రాయదుర్గం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులు తెలిపారు. ఆయన బుధవారం నామినేషన్ వేసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. రాయదుర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెసేంత వరకూ విశ్రమించనని అన్నారు. బిటి ప్రాజెక్టుకు కృష్ణా జలాలు, ఉంతకల్లు వద్ద రిజర్వాయర్ నిర్మాణం, తుంగభద్ర ఎగువ కాలువ ఆధునీకరణ పనులు, నియోజకవర్గంలో లక్ష ఎకరాల భూములకు సాగునీరు, తదితర అభివృద్ధి పనులను టిడిపి అధినేత చంద్రబాబు ఆశీస్సులతో చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. గతంలో ఆగిపోయిన బిసి బాలికల ఆశ్రమ పాఠశాల, ప్రభుత్వ బాలికల జూ.కళాశాల భవనాలను పూర్తి చేయిస్తామన్నారు. ఉర్దూ బాలికల జూనియర్ కళాశాల, కణేకల్లులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న కాలవ శ్రీనివాసులు

ఉంతకల్లు, హిర్దేహాల్ నడుమ ఇనుప ఖనిజం ఆధారిత ఉక్కు పరిశ్రమ స్థాపన కోసం 'సెజ్' ఏర్పాటు చేయిస్తామన్నారు. వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న గార్మెంట్ పరిశ్రమను అభివృద్ధి చేయడంతో పాటు టెక్స్‌టైల్ పార్కులో 50 పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలో వైద్య రంగంలో మౌలిక సౌకర్యాలను అభివృద్ధి పరుస్తామన్నారు. ఎడారి, కరువు నివారణ పనులు చేపట్టి వలస పోకుండా ఇక్కడే ఉపాధి కల్పించేలా కృషి చేస్తామన్నారు. రాయదుర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి 2029లో సగర్వంగా ఓటు అడుగుతానని తెలిపారు.

టిప్పర్‌లో వచ్చి వీరాంజనేయులు నామినేషన్

ర్యాలీలో పాల్గొన్న జొన్నలగడ్డ పద్మావతి, ఆలూరు సాంబ శివారెడ్డి, పైలా నరసింహయ్య

ప్రజాశక్తి-శింగనమల

శింగనమల నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు వినూత్నంగా టిప్పర్ నడుపుకొంటూ వచ్చి నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా శివపురం పెద్దమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి టిప్పర్ డ్రైవ్ చేస్తూ వేలాది మందితో ర్యాలీగా బయల్దేరారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు గజమాలతో స్వాగతం పలికారు. తహశీల్దార్ కార్యాలయంలో జొన్నలగడ్డ పద్మావతి సమక్షంలో వీరాంజనేయులు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెన్నుల శ్రీనుకి నామినేషన్ పత్రాలు అందజేశారు. జొన్నలగడ్డ పద్మావతి మాట్లాడుతూ వైసిపి అధినేత జగన్ ఓ సామాన్యుడికి టిక్కెట్ ఇవ్వడం సంతోషమన్నారు. వైసిపి హయాంలో శింగనమల చెరువును లోకలైజేషన్ చేశామని, నియోజకవర్గంలో గతంలో చేయలేని అభివృద్ధిని చేసి చూపించామన్నారు. ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందజేశామన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వీరాంజనేయులును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. వీరాంజనేయులు మాట్లాడుతూ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన జగన్, ఈ స్థాయికి తీసుకొచ్చిన జొన్నలగడ్డ పద్మావతి, ఆలూరు సాంబశివరెడ్డిలకు జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. అత్యధిక మెజార్టీతో గెలిపించి నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సింగిల్‌విండో ప్రెసిడెంట్ బొమ్మన శ్రీరామ్‌రెడ్డి, బొమ్మన భాస్కర్‌రెడ్డి, ఆలూరు ఎర్రిస్వామిరెడ్డి, శెట్టిపల్లి నరసింహారెడ్డి, ఎంపిటిసి మొరార్జీ వేణుగోపాల్, సర్పంచులు పరంధామరెడ్డి, వెంకటప్ప, ఆదినారాయణరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెన్నుల శ్రీనుకి నామినేషన్ పత్రాలు అందజేస్తున్న వీరాంజనేయులు, జొన్నలగడ్డ పద్మావతి

ప్రచారంలో పాల్గొన్న వైసిపి యువనేత ప్రణయ్‌రెడ్డి

హామీలన్నీ నెరవేర్చిన ఏకైన సిఎం జగన్

వైసిపి యువనేత ప్రణయ్‌రెడ్డి

ప్రజాశక్తి-బెళుగుప్ప

గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఏకైక సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని వైసిపి యువనేత ప్రణయ్‌రెడ్డి పేర్కొన్నారు. ఉరవకొండ నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి తరఫున ఆయన బుధవారం మండలంలోని గొల్లలదొడ్డి, గుండ్లపల్లి, నరసాపురం, యలగల వంక గ్రామాల్లో విజయ సంకల్ప యాత్ర ర్యాలీ నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రణయ్‌రెడ్డిపై ప్రజలు పూలు చల్లుతూ పూలమాలలు వేసి స్వాగతం పలికారు. ప్రణయ్‌రెడ్డి మాట్లాడుతూ పేదలకు న్యాయం జరగాలంటే మళ్లీ జగనే సిఎం కావాలన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి విశ్వేశ్వరరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే బ్రహ్మంపల్లి చెరువుకు నీరందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం తగ్గుపర్తి గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన 6 కుటుంబాలు వైసిపిలో చేరాయి. వారు మాట్లాడుతూ రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే వైసిపితేనే సాధ్యమని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి పెద్దన్న, దుద్దేకుంట రామాంజనేయులు, చిన్న మచ్చన్న, శ్రీనివాసులు, ఎంపిటిసి సురేష్, సింగిల్‌విండో అధ్యక్షులు బి.శివలింగప్ప, జి.శ్రీనివాసులు వైస్ ఎంపిపి రేఖమ్మ, వెంకట్‌రెడ్డి గజేంద్రరెడ్డి పాల్గొన్నారు.

రాయదుర్గంలో 10 నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి-రాయదుర్గం

ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా బుధవారం రాయదుర్గం అసెంబ్లీ స్థానానికి 10 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి ఎస్.కరుణకుమారి తెలిపారు. అందులో టిడిపి తరఫున కాలవ శ్రీనివాసులు, ఆయన సతీమణి విజయలక్ష్మి చెరో ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి తరఫున ఆయన ప్రతినిధులు రెండు సెట్ల నామినేషన్లు వేశారు. మెట్టు తనయుడు మెట్టు విశ్వనాథరెడ్డి వైసిపి తరఫున మరొక సెట్ నామినేషన్ వేశారు. వీరితో పాటు ఐదుగురు స్వతంత్ర అభ్యర్థులు ఒక్కో సెట్ నామినేషన్ వేశారు.

అనంత టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నామినేషన్‌కు కదిలిన జనసైనికులు

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం అర్బన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి దగ్గుపాటి వెంకటప్రసాద్ నామినేషన్ కార్యక్ర మంలో పాల్గొనేందుకు జనసేనపార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు కదలి వెళ్లారు. జనసేన జిల్లా అధ్యక్షులు టిసి.వరుణ్ ఆధ్వర్యంలో నగరంలోని రామ్ నగర్ కార్యాలయం నుంచి రాంనగర్, అంబేద్కర్ ఫ్లైఓవర్ వరకూ వందలాదిగా జనసైనికులు భారీ ర్యాలీగా వెళ్లారు. పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి.. జై చంద్రబాబు నినాదాలతో ర్యాలీ మార్మోగింది. అంబేద్కర్ ఫ్లైఓవర్ నుంచి తెలుగు తల్లి విగ్రహం మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకూ ర్యాలీ సాగింది. టిసి.వరుణ్ మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామన్నారు. వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపి, ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తామన్నారు. అనంతపురం అర్బన్ అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామన్నారు.

టిడిపి అభ్యర్థి దగ్గుపాటి నామిమనేషన్ ర్యాలీలో పాల్గొన్న టిసి వరుణ్

అట్టహాసంగా 'దగ్గుపాటి' నామినేషన్

పసుపుమయమైన అనంత వీధులు.. హాజరైన కూటమి శ్రేణులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

అనంతపురం అర్బన్ నియోజకవర్గం కూటమి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ భారీ జనసందోహం నడుమ అట్టహాసంగా ఎన్నికల నామినేషన్‌ను దాఖలు చేశారు. పెద్ద సంఖ్యలో హాజరైన కూటమి శ్రేణుల నడుమ భారీ ర్యాలీ నిర్వహించారు. శ్రీనగర్ కాలనీ నుంచి జెడ్పీ కార్యాలయం వరకు వీధులన్నీ టిడిపి జెండాలతో నిండిపోయాయి. వేలాదిగా తరలివచ్చిన జన సందోహం మధ్య దగ్గుపాటి నామినేషన్‌ను బుధవారం ఉదయం దాఖలు చేశారు. ముందుగా దగ్గుపాటి కార్యాలయంలో సర్వమత ప్రార్థనలు చేశారు. అనంతరం మత పెద్దల నుంచి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆ తర్వాత వేలాది మంది కార్యకర్తల

నామినేషన్ ర్యాలీ సందర్భంగా ప్రజలకు అభివాదం చేస్తున్న దగ్గుపాటి ప్రసాద్

నామినేషన్ పత్రాలను అందిస్తున్న దగ్గుపాటి ప్రసాద్

నడుమ ర్యాలీ ప్రారంభమైంది. పార్లమెంట్ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ, జనసేన జిల్లా అధ్యక్షుడు టిసి.వరుణ్, బిజెపి నేత లలిత్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. దగ్గపాటి ఇంటి వద్ద నుంచి నగర వీధులు మొత్తం పసుపు మయంగా మారాయి. బాణసంచా కాలుస్తూ, డప్పులు వాయిస్తూ, ఈలలు కేకల మధ్య ర్యాలీ సాగింది. నామినేషన్ అనంతరం దగ్గుపాటి మాట్లాడుతూ నామినేషన్ కార్యక్రమం సందర్భంగా ఈ స్థాయిలో జన స్పందన తాను ఊహించలేదన్నారు. ఈ స్పందన చూసిన తర్వాత తాము విజయం గురించి ఆలోచించడం లేదని, మెజార్టీ ఎంతన్నది చూస్తున్నామన్నారు. అభివద్ధి విషయంలో చంద్రబాబే తనకు మార్గదర్శి అన్నారు. ఆయన సహకరంతో అనంత నగరాన్ని అభివద్ధి చేస్తానని చెప్పారు. ప్రజలు తనకు ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వేలాదిమంది తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల్లో వైసిపి ప్రభంజనం ఖాయం

ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-వజ్రకరూరు

సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ప్రభంజనం సృష్టించడం ఖాయమని ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. విశ్వ బుధవారం విడపనకల్లు మండలంలోని పెంచలపాడు, ఆర్.కొట్టాల, డోనేకల్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా ఆయనకు మహిళలు హారతులు పట్టగా ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్థానిక నేతలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. విశ్వ మాట్లాడుతూ జగన్ పాలనలో సచివాలయ వ్యవస్థ ద్వారా పాలనను ప్రజల వద్దకే తీసుకెళ్లారన్నారు. మహిళలకు సముచిత స్థానం కల్పించారని తెలిపారు. అనేక గొప్ప సంస్కరణలు తీసుకొచ్చారని, దీంతో ప్రజలు వైసిపిని ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ, 25 ఎంపి స్థానాల్లో వైసిపి అభ్యర్థులు విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. టిడిపి అధినేత చంద్రబాబు కొత్త కొత్త కుయుక్తులు పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో వాలంటీర్లపై ఆరోపణలు చేసి, ఇప్పుడు ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు వాలంటీర్లకు వేతనం పెంచుతామని కపట ప్రేమ చూపుతున్నారని మండిపడ్డారు. ఎన్నడూ ప్రజా సమస్యలు పట్టించుకోని ఎమ్మెల్యే కేశవ్ ఎన్నికల వేళ మీ సేవకుడిని అంటూ డ్రామాలు మొదలు పెట్టారన్నారు. కేశవ్‌కు ప్రజలను ఓట్లడిగే నైతిక అర్హత లేదన్నారు. ప్రజలు కూడా చంద్రబాబు, కేశవ్ లాంటి

ప్రచార రథంపై నుంచి మాట్లాడుతున్న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి

వారిని నమ్మే పరిస్థితులు లేవని, వచ్చే ఎన్నికల్లో టిడిపికి గట్టిగా బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి కరణం పుష్పవతి భీమ్‌రెడ్డి, వైస్ ఎంపిపి రాకెట్ల పుష్పావతి భీమ్‌రావు, జడ్పిటిసి హనుమంతు, భరత్‌రెడ్డి, రమేష్, సర్పంచి జయసింహా, గోపాలకృష్ణ, కరణం భీమిరెడ్డి, భీమ్‌రావు, సురేష్ యాదవ్, ఉమాశంకర్, అంపయ్య, ప్రసాద్, మస్తాన్ పాల్గొన్నారు.

కోలాహాలంగా కేతిరెడ్డి పెద్దారెడ్డి నామినేషన్

ప్రజాశక్తి-తాడిపత్రి

అశేష జన సందోహం వెంట రాగా తాడిపత్రి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి బుధవారం అట్టహాసంగా నామినేషన్ వేశారు. ఆయన నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులతో కలిసి పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్ వద్ద నుంచి జన సందోహంతో భారీ ర్యాలీగా తహశీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొన్నారు. రమేష్‌రెడ్డి, ఫయాజ్‌బాషాతో కలిసి కేతిరెడ్డి పెద్దారెడ్డి నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి రాంభూపాల్‌కు అంద జేశారు. అశోక్ పిల్లర్ వద్ద అభిమానులు కేతిరెడ్డిని గజమాలతో సత్కరించారు. పెద్దారెడ్డి మాట్లాడుతూ నియోజ కవర్గానికి సంబంధించి నంత వరకూ ఈ ఎన్నికలు ప్రతిష్టాత్మకమైనవిగా అభివర్ణించారు. చదువురాని వాడు అని

తాడిపత్రిలో అశోక పిల్లర్ వద్ద ర్యాలీలో కేతిరెడ్డి పెద్దారెడ్డికి గజమాల వేస్తున్న అభిమానులు

నామినేషన్ పత్రాలను ఇఆర్ఒ రాంభూపాల్‌కు అందజేస్తున్న కేతిరెడ్డి పెద్దారెడ్డి

ఎగతాళి చేసి వారికి గట్టిగా సమాధానం చెప్పడానికి నియోజకవర్గ ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. పెత్తందారీ పోకడతో మిగతా వారిని చులకనగా చూసే వారికి దిమ్మతిరిగే సమాధా నం ప్రజల నుంచి రానుందన్నారు. ఎపికి సంబంధించి ఈ ఎన్నికలు చారిత్రాత్మకమైనవి అన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబం సగౌరవంగా జీవించేలా ఐదేళ్లపాటు జగన్ పునాది వేశారన్నారు. ఇంగ్లీష్ మీడియం చదువుతున్న పేద పిల్లలు మరింత ఉన్నత చదువులు చదవాలంటే మరోమారు జగనే సిఎం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికలకు సంబంధించి అత్యంత ముఖ్యమైన నామినేషన్ ఘట్టానికి నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.

జన సందోహం మధ్య కాలవ నామినేషన్

ప్రజాశక్తి-రాయదుర్గం

రాయదుర్గం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులు బుధవారం జన సందో హం మధ్య ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా శాంతినగర్‌లోని బన్నీ మహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేలాది మంది తెలుగుతమ్ముళ్లు, నాయకులు, కార్య కర్తలు, అభిమానులు వెంట రాగా భారీ ర్యాలీగా శాంతినగర్, బళ్లారిరోడ్డు, వినాయక కూడలి, మెయిన్ బజార్ మీదుగా రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం వద్దకు చేరుకున్నారు. అక్కడ ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి ఎస్.కరుణకుమారి నామినేషన్ పత్రాలు అందజేశారు. అంతకుముందు కాలవ శ్రీనివాసులు సతీమణి విజయలక్ష్మి కూడా ఒక సెట్ నామినేషన్ పత్రాలు ఇఆర్‌ఒకి అందజేశారు. ర్యాలీలో భాగంగా కాలవకు స్థానిక వినాయక కూడలి, లక్ష్మీబజార్‌లో అభిమానులు గజమాలలతో స్వాగతం పలికారు. బసవేశ్వర వేషధారులు, భారీ బుట్ట బొమ్మలు, తప్పెట్లు, ఉరుములు, కోలాటాలు నడుమ ఊరేగింపు సాగింది. రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం వద్ద ట్రాఫిక్‌ను అదుపు

నామినేషన్ పత్రాలను ఇఆర్ఒ కరుణకుమారికి అందజేస్తున్న టిడిపి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు

చేయడం పోలీసులకు కష్ట సాధ్య మైంది. కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ రాయదుర్గం ప్రజల ఆదరాభిమానాలను ఎప్పటికీ మరచి పోనన్నారు. తనను భారీ మెజారిటీతో గెలిపించాలని, రాయదుర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి కరేగౌడ, మంజునాథగౌడ్, వసుంధర, పాటిల్ అజయ్‌కుమార్‌రెడ్డి టిడిపి నాయకులతో కలిసి ప్రత్యేక వాహనంపై ఊరేగింపులో పాల్గొన్నారు. ర్యాలీలో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన టిడిపి, బిజెపి, జనసేనపార్టీల నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైసిపి అరాచక పాలనను తరిమికొడదాం

ఉరవకొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్

ప్రజాశక్తి-వజ్రకరూరు

వైసిపి అరాచక పాలనను తరిమికొట్టి, 1994 చరిత్రను తిరిగి రాద్దామని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ఆయన బుధవారం కూటమి పార్టీల నాయకులు, అశేష జనవాహిని మధ్య నామినేషన్ వేశారు. ఉరవకొండ పట్టణంలోని కవిత సర్కిల్ వద్ద ఏర్పాటుచేసిన సభలో కేశవ్ మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలను మోసం చేసిన, రైతులకు ఒక్క తడికైనా నీరు ఇవ్వలేని ఈ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాల్సిన సమయం వచ్చిందన్నారు. హంద్రీనీవా కాలువను వెడల్పు చేయడంలో మాట తప్పారు, జిబిసి రైతుల నోట్లో మట్టి కొట్టారు, రూ. 300 కోట్లు నష్టం చేశారని విమర్శించారు. రైతులకు పంట నష్ట పరిహారం, ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ, డ్రిప్, స్ప్రింక్లర్లు, సబ్సిడీ విత్తనాలు ఇవ్వలేదన్నారు. చెరువులకు నీళ్లు లేవు, దేశంలో ఎక్కడా లేని విధంగా రూ. 860 కోట్లతో బిందు సేద్యం

ర్యాలీలో ప్రజలకు అభివాదం చేస్తున్న పయ్యావుల కేశవ్

ప్రాజెక్టు తీసుకొస్తే దాన్ని దుర్మార్గంగా ఆపేశారన్నారు. వీరి ధన దాహానికి 36వ ప్యాకేజీ ఆగిపోయిందన్నారు. 27 దళిత పథకాలు, 30 బిసిల పథకాలను రద్దు చేశారన్నారు. దుల్హాన్ పథకాన్ని రద్దు చేసి, షాదీ ఖానా నిర్మాణాలను ఆపేసి, ఉపాధి లేకుండా చేసి మైనార్టీలను మోసం చేశారన్నారు. చేనేతలకు మొండిచేయి చూపారన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ నామినేషన్

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం పార్లమెంట్ వైసిపి అభ్యర్థి మాలగుండ్ల శంకరనారాయణ బుధవారం కోలాహాలంగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా శంకర నారాయణ నగరంలోని తన నివాసంలో సర్వ మత ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం నగరంలోని నందిని హోటల్ వద్ద నుంచి కలెక్టరేట్ వరకూ వందలాది మంది కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలిరాగా జన సందోహం మధ్య ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వి.వినోద్‌కుమార్‌కు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఆయన వెంట అనంతపురం, ఉవరకొండ ఎమ్మెల్యే అభ్యర్థులు అనంత వెంకట రామిరెడ్డి, విశ్వేశ్వరరెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, నగర మేయర్ వసీం, గోరంట్ల మాధవ్, పామిడి వీరాంజనేయులు, రాజహంస శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్లు కోగటం విజయ భాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య, రాగే పరుశురామ్, బిసి రమేష్‌గౌడ్, మాలగుండ్ల రవీంద్ర, మాలగుండ్ల మల్లికార్జున, శివబాల, లాయర్ పద్మ ఉన్నారు. ర్యాలీలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నామినేషన్ వేసేందుకు ర్యాలీగా వెళ్తున్న శంకరనారాయణ